

వక్రతుండా వినాయక దాండియా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్‌ విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు



గణేష్‌ను నిమజ్జనానికి తరలిస్తున్న సలీంనగర్‌ సాయి బాబా టెంపుల్‌ నిర్వాహకులు



సైదాబాద్‌లోని శ్రద్ధాబాద్‌ గణేష్‌ ఉత్సవకమిటి స్వాగత వేదికపై నుంచి గణపతులకు ఆహ్వానం పలుకుతున్న బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రారావు



మన్సూరాబాద్‌ పెద్ద చెరువు ప్రాంగణంలోని నిమజ్జన కొలను వద్ద వినాయకుల నిమజ్జనంలో కార్పొరేటర్‌ కొప్పుల నర్సింహారెడ్డి

వినాయకా.. సెలవిక

ఘనంగా గణనాథుడి నిమజ్జనోత్సవం

సందడిగా శోభాయాత్ర | పోలీసుల భారీ బందోబస్తు

గణనాథుడికి భక్తులు ఘనంగా వీడ్కోలుపలికారు. ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో 11 రోజులు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణపయ్యను మండపాల నిర్వాహకులు గంగమ్మ ఒడికి చేర్చారు. మేళతాళాలు, డప్పు చప్పుళ్లు, యువత కేరింతలతో శోభాయాత్ర సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్వాగత తోరణాల వద్ద పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. – ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



వేదికపై నుంచి ప్రసంగిస్తున్న దేప భాస్కర్‌రెడ్డి





మన్సూరాబాద్‌ పెద్దచెరువు ప్రాంగణంలోని నిమజ్జన కొలను వద్ద..



నృత్యాలు చేస్తున్న యువతులు



నిమజ్జనానికి సిద్ధంగా ఉన్న గణనాథులు



నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు



శ్రీగణేష్‌ భక్త సమాజ్‌ ఆధ్వర్యంలో..



మన్సూరాబాద్‌ పెద్ద చెరువు ప్రాంగణంలోని కొలనులో నిమజ్జనం అవుతున్న గణనాథుడు



కారులో నిమజ్జనానికి ..



గణనాథుడి నిమజ్జన ర్యాలీలో భక్తుల సందడి

లడ్డూలు అధరహో..



ఎల్‌బీనగర్‌లోని ఐకానిక్‌ రియాలిటీ ప్రాపర్టీస్‌ కార్యాలయం లో లడ్డును రూ. 5.25 లక్షలకు కైవసం చేసుకున్న శామకూర మధు ముదిరాజ్‌



ఓల్డ్‌మలక్‌పేట ఛత్రపతి శివాజీ యూత్‌ అసోషియేషన్‌ గణేష్‌ మండపం రూ. 53 వేలకు లడ్డూ కైవసం చేసుకున్న శేఖర్‌



తిరుమలహిల్స్‌ మండపం లడ్డూను రూ. 3.70 లక్షలకు దక్కించుకున్న జంగం శ్రీనివాస్‌రెడ్డి



హస్తినాపురం విశ్వేశ్వరయ్య ఇంజినీర్స్‌ కాలనీ లడ్డూను రూ. 3.21 లక్షలకు దక్కించుకున్న సుష్మ వెంకట్‌



లక్ష్మీనగర్‌ సాయి మందిరంలో రూ. 1.15 లక్షలకు లడ్డూ పొందిన కళ్యాణీ చంద్రశేఖర్‌



కొత్తపేట డివిజన్‌ న్యూ నాగోల్‌ కాలనీ గణేష్‌ లడ్డూను రూ. 5.50 లక్షలకు దక్కించుకున్న అనంతుల ముత్యంరెడ్డి



వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌ కాలనీలో లడ్డూను రూ. 5,01,116 కు సొంతంచేసుకున్న భీరం శంకర్‌రెడ్డి



చంపాపేట పోచమ్మగుడి ఆవరణలోని క్రికెట్‌ క్లబ్‌ లడ్డూను రూ. 4.33 లక్షలకు కైవసం చేసుకున్న దేవరశెట్టి సందీప్‌ పాటిల్‌



నాగోలు డివిజన్‌ పరిధిలోని లక్ష్మీనరసింహస్వామి కాలనీ సంక్షేమ సంఘం ఫేస్‌- 2 గణేష్‌ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలంలో రూ. 3. 25 లక్షలకు సొంతం చేసుకున్న ముస్లిం యువకుడు అహ్మద్‌భాయ్‌



రాక్‌టౌన్‌ కాలనీ లడ్డూను రూ. 3,11,116 కు సొంతం చేసుకున్న రిటైర్డ్‌ అడిషనల్‌ ఎస్పీ గుంటిపల్లి మధుసూదర్‌రావు



చంపాపేట ఎస్‌జీఆర్‌ కాలనీ లడ్డూను రూ. 2.52 లక్షలకు సొంతం చేసుకున్న తిప్పన బుచ్చిరెడ్డి



పసుమాముల గాయత్రిహిల్స్‌లోని లడ్డూను 1.73 లక్షలకు సొంతం చేసుకున్న గూడూరి శ్రీనివాస్‌



సైదాబాద్‌లో రూ. 2 లక్షలకు లడ్డూ కైవసం చేసుకున్న తీగల తులసీరెడ్డి

భక్తుల సౌకర్యార్థం చలివేంద్రాలు



చలివేంద్రం ఏర్పాటులో డీజీఎం హష్మత్‌అలీ

చాదర్‌ఘాట్‌: గణేష్‌ నిమజ్జనం సందర్భంగా నగర జలమండలి సీఎండీ ఆదేశాల మేరకు శని వారం మలక్‌పేటలో భక్తుల సౌకర్యార్థం డీజీ ఎం హష్మత్‌ అలీ నీళ్ల ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు 20 వేల వాటర్‌ ప్యాకెట్లు పంపిణీ చేశామని అదే విధంగా భక్తులకు తాగునీటిని అందుబాటులో ఉంచామన్నారు. జలమండలి తరపున 20 మంది సిబ్బందిని కేటాయిం చినట్లు ఆయన పేర్కొన్నారు.

ఘనంగా ఓనం వేడుకలు



ఓనం వేడుకల్లో ఉప్పల శ్రీనివాస్‌గుప్తా విజయ్‌కుమార్‌

నాగోలు: కులమతాలకతీతంగా ఓనం పం డుగను కేరళ ప్రజలు జరుపుకుంటరని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. నాగోలు సుప్రజా హాస్పిటల్‌ ఎండీ విజయ్‌ కుమార్‌ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఓనం వేడుకలు నిర్వహించి శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీనగర్‌ ఏసీపీ కృష్ణయ్య, ఏపూరి సోమన్న, బీసీబా లలక్ష్మీ, కేరళ సిస్టర్స్‌ పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాల్లో సీపీఎం పాత్ర కీలకం

హస్తినాపురం: భూమి, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఎల్‌బీనగర్‌ సర్కిల్‌ సీపీఎం పార్టీ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య అన్నారు. ఎల్‌బీనగర్‌ సర్కిల్‌ కమిటీ ఆధ్వర్యంలో హస్తినాపురంలోని నందనవనం పార్టీ కార్యాలయం లో నిర్వహించిన సర్కిల్‌ కమిటీ సమావేశంలో ఆలేటి ఎల్లయ్య హాజరై మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల వారసత్వాన్ని పుచ్చుకుని ప్రజా ఉద్యమాల్లో సీపీఎం పార్టీ ముం దుకు సాగుతుందన్నారు. ఈ పోరాటంలో నాలుగు వేల మంది అమరులై పదిలక్షల ఎకరాల భూమిని పేదప్రజలకు పంచిన ఘనత ఎర్రజెండా పార్టీదే అని గుర్తు చేసారు. చరిత్రను వక్రీకరిస్తూ బీజేపీ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో రామస్వామి, దండు రాధ, పురుషోత్తంచారి, బి.దుర్గారావు, భూషరాజు, కాశయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆలేటి ఎల్లయ్య

మహాధర్నాను విజయవంతం చేయాలి



సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్‌ నాయకులు

నాగోలు: వికలాంగుల పింఛన్‌ రూ. 6 వేలు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలకు అన్ని రకాల చేయూత పింఛన్‌ రూ. 4 వేలు పెంచాలని ఈ నెల 8 న ఎమ్మార్పీఎస్‌ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కొత్తపేట డివిజన్‌ ఎమ్మార్పీఎస్‌ సీనియర్‌ నాయకులు కొమ్ము రాజశేఖర్‌ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం కొత్తపేట డివిజన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్‌ చేశారు. గతంలో ప్రకటించిన పింఛన్లు పెంచాలని డిమాండ్‌ చేస్తూ ఎమ్మార్పీస్‌ అధినేత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈనెల 8 రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పరుశురాములు, ధర్మారపు అశోక్, ఇరుగు నాగ రాజ్, ఇరుగు చంటి రవి, విహెచ్‌పీఎస్‌ నాయకులు చిత్తలూరి వేణుగౌడ్, బర్పటి ఎల్లన్న పాల్గొన్నారు.

అక్కెర యాదయ్య మరణం తీరనిలోటు

మహేశ్వరం: తుమ్మలూరు గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్‌ నాయకుడు అక్కెర యాదయ్య ముదిరాజ్‌ అకాల మరణం పార్టీకి తీరని లోటని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని తుమ్మలూరులో గుండెపోటుతో మరణించిన అక్కెర యాదయ్య భౌతి కాయానికి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. పార్టీ యాదయ్య కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్, సీనియర్‌ నాయకులు బస్వ పాపయ్యగౌడ్, కొప్పు భాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి అయిల్ల యాదయ్యగౌడ్, మండల అధ్యక్షుడు యాదిశ్, మాజీ మండల అధ్యక్షుడు మాధవాచారి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మద్ది రామిరెడ్డి, మదన్‌మోహన్‌గుప్తా, పలువురు పాల్గొన్నారు.

విద్యుత్‌ సమస్యలు తలెత్తకుండా చర్యలు

చార్మినార్‌: పాతబస్తీలో విద్యుత్‌ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకున్నామని టీజీఎస్‌పీడీసీఎల్‌ చార్మినార్‌ డీఈ మల్లాది శ్రీధర్‌ అన్నారు. శనివారం పాతబస్తీలో జరిగిన సామూహిక వినాయక నిమజ్జనోత్సవాలను ఏస్‌ఈ వెంకన్నతో పాటు ఏడీఈ, ఏఈలతో కలిసి స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బాలాపూర్‌ నుంచి కొనసాగే వినాయక నిమజ్జనోత్సవ ప్రధాన ఊరేగింపు సందర్భంగా అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేసామన్నారు. పాతబస్తీలో జరిగిన గణేష్‌ నిమజ్జన ఊరేగింపునకు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం లేకుండా ఇప్పటికే తగిన చర్యలు తీసుకోవడంతో ఎక్కడ ఎలాంటి విద్యుత్‌ సమస్యలు తలెత్తలేదన్నారు. చార్మినార్‌ ఏడీఈ మహ్మద్‌ మక్సూద్, చార్మినార్‌ ఏఈ మహమూద్‌ తదితరులున్నారు.

'భారత్‌ విశ్వగురువుగా మారుతుంది'

గన్‌ఫౌండ్రీ: భారతదేశం రానున్న కాలంలో విశ్వ గురువుగా మారుతుందని కేశవ్‌ మెమోరియల్‌ ట్రస్ట్‌ కార్యదర్శి అన్నదానం సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం వైఎంసీఏ హాల్‌లో భారత్‌ వికాస పరిషత్‌ తెలంగాణ ప్రాంతం ఆధ్వర్యంలో గురు వందనం-చాత్రాది నందనం పేరిట గురు పూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 32 మంది ఉపాధ్యాయులకు గురువందనం , ఐదుగురు ఉత్తమ విద్యార్థులకు చాత్రాభినందన్‌ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గురువులను దైవ సమానంగా పూజించే మన దేశం విశ్వ గురువుగా మారడం ఖాయమన్నారు. సంస్థ అధ్యక్షుడు నాగశేఖర్‌గుప్తా, కార్యదర్శి శివరామకృష్ణ, సాధన నర్సింహాచార్య చౌడూరు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



చిత్రపటానికీ పాలాభిషేకం చేస్తున్నబీజేపీ నాయకులు

హస్తినాపురం: జీఎస్టీ పన్ను నిర్ణయాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారని, ఈ నిర్ణయంతో పేద ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతందని ఎల్‌బీనగర్‌ నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్‌ బీజేపి పార్టీ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్‌గౌడ్‌ ఆధ్వర్యంలో హస్తినాపురంలోని సరస్వతీనగర్‌ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ చిత్రపటానికీ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, నరేశ్‌యాదవ్, నూతి శ్రీనివాస్, విజయశ్రీ. అమరేందర్‌రెడ్డి, సోమిరెడ్డి, మహేందర్‌రెడ్డి అమర్నాద్‌రెడ్డి, గోవర్ధన్‌ యాదవ్, వెంకటాచారి, రాజవర్ధన్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, సిరీషారెడ్డి పాల్గొన్నారు.